THE ANDHRAPATRIKA-MADRAS

ఆంధ్రపత్రిక

318318

Regd No M, 1118 సంపుటం 39 సంచిక 158 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 8-9-1952 వెల 1 అణా హాలి 0-1-2

కొరియాలో భారీ ఎత్తున కమ్యూనిస్టు దాళ్లు ప్రారంభం

అభివృద్ధిప్రాజెక్టులకు రు 317 కోట్లఖర్చు

దేశ ఆర్థికస్థితిపై రిజర్వు బ్యాంకు సమీక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: క్రిందటి సంవత్సరం ఆఖరులో అమలు జరపబడిన కొత్త ద్రవ్య విధానం ఫలప్రదమైంది. అధికలాభాపేక్షతో వ్యాపారం చేయదలచినవారికి డబ్బు పుట్టలేదు. దేశంలోని బ్యాంకింగ్ పద్ధతులపై రిజర్వుబ్యాంకు పూర్వంకంటే ఎక్కువ అజ్మాయిషీ చేయగల్గింది. అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ఈ సంవత్సరం 65 కోట్ల రూపాయిలు ఎక్కువగా ఖర్చుచేసినవి. 1951-52 లో జరిగిన 317 కోట్ల రూపాయిలఖర్చు పంచవర్ష ప్రణాళికలో పొందుపరుపబడిన కార్యక్రమాన్ని అనుసరించే జరిగింది. బ్యాంకు రేటును మూడురూపాయిలనుంచి మూడున్నర రూపాయిలకు పెంచడం వల్ల ఋణాల పెరుగుదల చాలావరకు అరికట్టబడింది.

రిజర్వుబ్యాంకు కేంద్ర డైరెక్టర్ల బోర్డువారి అష్టాదశ వార్షిక నివేదికలో ఈ విషయాలన్నీ సాకల్యంగా చర్చింపబడినవి. 1951 జూలై 1 నుంచి 1952 జూన్ 30 వరకూ దేశంలోని ఆర్థిక, ద్రవ్య పరిస్థితులను ఈ నివేదిక సమగ్రంగా సమీక్షిస్తున్నది. [illegible]

(2-వ పేజీ చూడుడు)

"ఆంగ్లభాషకు స్వస్తిచెప్తే మనఅభివృద్ధేఅడుగంటుతుంది"

ప్రధానమంత్రి నెహ్రూకు ప్రముఖ విద్యావేత్తలు రామన్ ప్రభృతుల హెచ్చరిక

బొంబాయి, సెప్టెంబరు 5: ఉన్నతవిద్యాభివృద్ధ్యర్థం, ఆంగ్లభాషలో విద్యాబోధ ఆపివేసిన తరువాత గూడా విద్యార్థుల ఆంగ్లభాషాజ్ఞానము ఉన్నత ప్రమాణమును అందుకొనడం ఆవశ్యకమని ఉద్ఘాటిస్తూ ప్రముఖ విద్యాబోధనావేత్తలు, శాస్త్రజ్ఞులు 26 గురు ప్రధానినెహ్రూ, విద్యాశాఖమంత్రి మౌలానా అజాద్ కు ఒక లేఖ వ్రాశారు.

[illegible]

ఈ విజ్ఞప్తిలో డా॥ సి. వి. రామన్, డా॥ భాభా, డా॥ భగవతి, సర్ మూసానీ మున్నగు 26 గురు ప్రముఖులు సంతకాలు చేశారు.

సెకండరీ విద్యావిధానపునర్నిర్మాణం: ప్రభుత్వంపంపిన ప్రశ్నావళి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: భారత ప్రభుత్వము [illegible]

పర్వత కేంద్రాల ఆక్రమణకు ప్రయత్నం

పాన్ మున్జాన్ ప్రాంతంలో ఆదివారంరాత్రంతాసంకులసమరం

సియోల్, సెప్టెంబరు 7: కొరియా యుద్ధరంగం అంతటా కమ్యూనిస్టు సైనికులు బ్రహ్మాండమైన దాడులను ప్రారంభించారు. గతరాత్రి ప్రారంభమైన ఈ దాడుల వంటి తీవ్ర దాడులు అనేకమాసాలుగా జరుగలేదని పి. టి. ఐ విలేఖరి వ్రాస్తున్నాడు.

వేలాది చైనా, ఉత్తర కొరియా కమ్యూనిస్టు సైనికులు దాదాపు 20 వేల ఆర్టిలరీ, మార్టర్ గుండ్లు పేలుతూవుండగా ఈ దాడిని సాగించారు. ఇంత భారీఎత్తున కమ్యూనిస్టుల కాల్పులు సాగించడం కొరియారంగంలో ఇదే మొదటి దఫా.

యుద్ధ విరమణ సంప్రతింపుల సందర్భంగా తటస్థ ప్రాంతంగా ప్రకటింప బడిన పాన్ మున్జాన్ ప్రాంతంలో అయిదుచోట్ల కమ్యూనిస్టు సేనలు సమితి సేనలపై దాడి చేసినవి. [illegible]

ఈ దాడ్లు ప్రారంభం కావడానికి ముందు యుద్ధరంగం తూర్పుకొసను కమ్యూనిస్టుసేనలు శాండ్ బాగ్ పర్వతాన్ని పట్టుకోడానికి ప్రయత్నించారు. పదిగంటల పర్యంతం తీవ్ర యుద్ధం సాగింది. సమితి సేనలు చివరికి కమ్యూనిస్టు సేనలను తిరిగి వేయ గల్గినవి.

ఈజిప్టు భూమి సంస్కరణలు

వెంటనే అమలుజరపాలనే దీక్షతో నూత్నమంత్రివర్గ ప్రమాణస్వీకారం

కైరో, సెప్టెంబరు 6: ప్రధానమంత్రి అలీమెహర్ నూత్న మంత్రివర్గం భూమి సంస్కరణలను అమలుకు తేవడానికి తక్షణమే పూనుకోగలదని తెలుస్తున్నది. ఇవాళ కొత్త మంత్రులు అయిదుగురు పదవీ స్వీకారంచేసిన కొలదిగంటలకు [illegible] మంత్రివర్గం సమావేశమై, ఈభూమి సంస్కరణల కార్యక్రమానికి ఒక ఖచ్చితమైన యావం అంటూ ఏర్పరచి దానిని అమలుజరపడానికి చేయవలసిన సన్నాహాలన్నీ పూర్తిచేసుకుంటుంది.

నూత్న మంత్రివర్గంలో పునర్నిర్మాణ శాఖ అనీ, గ్రామీణ వ్యవహారశాఖ అనీ రెండు కొత్తశాఖలు ఏర్పాటు చేయబడ్డాయి; గ్రామీణ వ్యవహారశాఖకు డా॥ మిర్రిట్ గాలీ అనే వ్యవసాయ నిపుణుడు మంత్రిగా నియమించబడ్డాడు.

[illegible]

ఆగస్టు 12 వ తేదీన కాఫర్ ఎల్ దవార్ లో సంక్షోభాలను ప్రేరేపించివున్న కార్మిక నాయకుడు ముస్తాఫా ఖామిస్ రేపు తెల్లవారుజామున ఉరి తీయబడతాడని జనరల్ నజీబ్ కార్యాలయం ఈ వేళ ప్రకటించింది. మహమ్మద్ హస్సన్ బాక్రీ అనే మరొక సంక్షోభకారునికి కూడా మిలిటరీ ట్రిబ్యునల్ ఈవేళ మరణశిక్ష విధించింది. మరి 12 మందికి 3 సంవత్సరాలు 15 సంవత్సరాలలోపు కారాగార శిక్షలు విధించబడ్డాయి; యింకొక పదముగ్గురు ముద్దాయిలు విడుదల చేయబడ్డారు.

భూమిసంస్కరణలకు వఫద్ పార్టీ ప్రాతికూల్యం

ఆలీమెహర్ ప్రకటించిన భూమి సంస్కరణలను గురించి చర్చించడానికి వఫద్ పార్టీ గతరాత్రి సమావేశమై, చాలసేపు తీవ్రంగా వాదోపవాదాలు జరిపినమీదట ఆ సంస్కరణలను ప్రతిఘటించడానికే నిర్ణయించింది.

[illegible]

రాజకీయ పక్షాలను రద్దుచేస్తారా?

[illegible]

పశ్చిమగోదావరిజిల్లా క్షయశానిటోరియం

20రోజులలోలక్షపైచిలుకునిర్మాణనిధి సేకరణ

ఏలూరు, సెప్టెంబరు 5: పశ్చిమ గోదావరిజిల్లా క్షయ శానిటోరియం నిర్మాణానికి ఆగస్టు 15 నుంచి ఇంతవరకూ రూ. 1,04,272/-లు వసూలు అయినదని నేడిక్కడ జరిగిన జిల్లా క్షయనిధి సంఘ సమావేశంలో వెల్లడించారు. జిల్లా కలెక్టరు జె. ఓ. యల్. గ్విన్ గారు అధ్యక్షత వహించారు. ఈ వసూళ్ళు చేసిన డివిజనల్ కమిటీలను అభినందించి, ఈ నెలాఖరులోగా 2 లక్షలు పూర్తిచేయ ప్రయత్నించాలని కోరుతూ తీర్మానించారు. నిధికి రూ. 1000/-కు పైగా ఇచ్చిన వారి పేర్లను శిలాఫలకంపై చెక్కించి శానిటోరియంలో ప్రదర్శించేందుకు రూ. 25/- [illegible]

భీమవరం కాలూకాలో రూ.30,000/-ల విరాళాలు

భీమవరం, సెప్టెంబరు 4: [illegible]

భీమవరం, సెప్టెంబరు 6: [illegible] 2500/-లు [illegible] 24 [illegible]

ఒరిస్సాలో ఖైదీల పంచాయతీలు

—(o)—

వారి వారి తిండి బట్టల విషయం వారే చూచుకోవడానికి కొత్త ఏర్పాటు

కటక్, సెప్టెంబరు 6: చెరసాలలలో వారి వారి తిండిబట్టల [illegible] నిర్ణయించినట్లు ఇవాళ ఇక్కడ తెలిసింది.

బ్రిటన్-అమెరికా ప్రతిపాదనలకు పర్షియా ఎదురు సూచనలు

తయారుచేయడానికి మజ్లీస్ అవసరసమావేశం

టెహరాన్, సెప్టెంబరు 6: [illegible] బ్రిటన్ అమెరికాలు సంయుక్తంగా చేసిన ప్రతిపాదనలను గురించి చర్చించడానికి ఇరాన్ పార్లమెంటు (మజ్లిస్) రేపు [illegible] సమావేశం అవుతుంది. ఆంగ్లో-అమెరికన్ ప్రతిపాదనలకు ప్రతిగా పర్షియా ప్రభుత్వం [illegible] ప్రతిపాదనలు [illegible]

రికన్ ప్రతిపాదనలను గురించి కొంత మంది నిపుణులతో డా॥ మొసాదిక్ జరుపుతున్న సమాలోచనలు పూర్తి అయినవి. ఆదివారం మధ్యాహ్నం ప్రధానమంత్రి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించగలరని తెలుస్తున్నది.

[illegible] పార్లమెంటు [illegible]

(2-వ పేజీ చూడుడు)

భారత-పాకిస్థాన్ ప్రతినిధివర్గ నాయకుల ముఖాముఖి చర్చలు

జినీవా సంప్రతింపుల్లో అతిముఖ్య పరిణామం

జెనీవా, సెప్టెంబరు 6: భారతరాయబారవర్గ నాయకుడయిన శ్రీ గోపాలస్వామి అయ్యంగారు నేటి ఉదయం తాను బసచేస్తున్న హోటల్ గదిలో పాకిస్థాన్ రాయబార వర్గ నాయకుడయిన సర్ మహమ్మద్ జఫరుల్లాఖానుగారిని కలిసికొని ఒకగంటసేపు కాశ్మీరు సమస్యపై సంభాషించారు. ఈ యిద్దరు నాయకులు వచ్చే మంగళవారం మరల సంభాషిస్తారు.

విశ్వరాజ్య సమితియాజమాన్యమున జరుగుతున్న ఈ సంభాషణలు మూడోవారంలో పడతవి. మంగళవారం నాడు విమానంలో బొంబాయి [illegible] ప్రయాణం కావడానికి గోపాలస్వామి [illegible]

[illegible] బరన్ వెళ్లుతున్నారు. మంగళవారం నాడు ఆయన తిరిగి జనీవా వస్తారు. ముఖ్యమైన సమాలోచనలలో తగులొక్కని వుండడం వల్ల కాబోలు ఉభయ రాయబార వర్గాల వారికీ డా॥ గ్రాహాం నేటి ఉదయం చేయదలచిన విందు జరగలేదు.

పండిత నెహ్రూకు లక్షరూ.లబహూకరణ

ఉజ్జయినీ ప్రజల ఉత్సాహ సన్నాహాలు

ఇందూరు, సెప్టెంబరు 6: ఏ. ఐ. సి. సి. సమావేశానికై వచ్చే వారం యిక్కడికి వచ్చినప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు పండిత జవహర్లాల నెహ్రూకు ఉజ్జయినీ ప్రజలు లక్ష రూ.ల నిధి బహూకరింపబోతున్నారు.

కాంగ్రెసు అధ్యక్షునికి బ్రహ్మాండమైన స్వాగత మిచ్చుటకు ఉజ్జయినీ వర్తక సంఘంవారు గొప్ప సన్నాహాలు చేస్తున్నారు. విక్రమ ఇంటర్ కళాశాలకు పునాదిరాయి వేయుటకై నెహ్రూను ఉజ్జయినికిఆహ్వానించారు.

కమలా నెహ్రూ చిత్రపటం

నెహ్రూకు బర్లిన్ బహుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: నిలువెత్తున నిటుగా, గొటుగా తయారైన శ్రీమతి కమలా నెహ్రూ ప్రతిరూప చిత్రమొకటి బర్లిన్ లోని జర్మన్ [illegible]

[illegible] హృదయ పూర్వకంగా వాంఛిస్తున్నాను. నెహ్రూపై జర్మన్ ప్రజలకున్న ఈ గాఢాభిమానాన్ని వ్యక్తం చేయుటకే మార్గరెట్ సతి ముఖ్యంగా ఈ చిత్రాన్ని చిత్రించింది" అని డాక్టర్ లాయ్ పత్రికలవారితో అన్నాడు.

హైద్రాబాద్ అల్లర్లలో 3 లక్షల ఆస్తి నష్టం

రెండురోజుల విధ్వంసక చర్యలపై సంస్థానప్రభుత్వప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 6: హైదరాబాదులో మొన్న 2 రోజులు జరిగిన అల్లర్లయందు అయిన ఆస్తినష్టం అందాజుగా 3 లక్షల రూ. లుంటుందని ముఖ్యమంత్రి కార్యస్థానం నుంచి నేడు వెలువడిన ఒక పత్రికాప్రకటన తెలుపుతున్నది.

[illegible] 40 [illegible] 7 [illegible] 171 మంది [illegible]

[illegible] 12 [illegible] 1500 [illegible]

8-వ అ. భా. నయాతాలిమ్ మహాసభ

[illegible] సెప్టెంబరు 6: 8 వ అఖిలభారత నయాతాలిమ్ (ఆధార విద్యా) మహాసభ [illegible]

'ఉస్మానియా' దసరా సెలవులు

8 వ తేదీనుండే ప్రారంభం

హైదరాబాదు, సెప్టెంబర్ 6: ఉస్మానియా విశ్వవిద్యాలయపు దసరా సెలవులు ఇదివరకనుకొన్నట్లు 14 వ తేదీనాట నుంచి కాక రేపు 8 వ తేదీ నుంచే ప్రారంభమవుతాయి. విశ్వవిద్యాలయం తిరుపులు మళ్ళీ అక్టోబరు 8-వ తేదీ నాడు తెరుస్తారు.

ఋట్కా అంకోళన సందర్భంలో మొన్న జరిగిన అల్లర్ల కారణంగా ప్రభుత్వంవారు ప్రకటించిన 8 రోజుల సెలవులు పూర్తికైనా, నగరంలోని కళాశాలలన్నీ, రేపు 8-వ తేదీనాడు తెరవబడి యుండేను.

ఈ 8 వ తేదీ నాటికి పెట్టుకొని యుండిన 'సెనెట్' సమావేశంకూడ ఇంకొకనాటికి వాయిదా వేయబడింది.

గైర్‌ముల్కీలకు బెదరింపులు

తక్షణం వెళ్ళిపొమ్మని తపాలా ఉద్యోగులకు హెచ్చరిక

కలైసేషన్ పత్రికపై కేసు

ప్రెస్ చట్టం క్రింద మొదటి కేసు విచారణ పూర్తి

'కాంటినెంటల్' ట్రాక్టరు ప్రదర్శనం

లాకాసేజీ ఆంధ్రసంఘం

దేశంలో వ్యవసాయ కూలీల స్థితి

విచారణకమిటీ నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: దేశంలో వ్యవసాయకూలీల స్థితిగతులను విచారించడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన సంఘం విచారణ పూర్తి అయి నివేదిక తయారైంది. ఈ విచారణ సంఘము వ్యవసాయకూలీల ఆదాయం, వారి నిరుద్యోగ సమస్య, జీవితవ్యయం ప్రమాణం మొదలైన విషయాల నన్నింటిన్నీ పూర్తిగా విచారించింది.

దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సంఘ సభ్యులు పర్యటించి విచారణలు సాగించారు. కేంద్రప్రభుత్వ శాస్త్రీక శాఖ సలహాను అనుసరించి ఈ సంఘంవారు ముందు రాష్ట్రానికి ఒకటి రెండు గ్రామాలు తీసుకొని అక్కడి వ్యవసాయకూలీల స్థితిగతులను విచారించారు. ఈ విచారణ 27 గ్రామాల్లో 1949 జూన్-నవంబరు మాసాల మధ్య పూర్తి అయింది. ఈ విచారణ నివేదికలు ఎనిమిది ఇప్పటికే ప్రచురింపబడినవి.

రిజర్వుబ్యాంకు సమీక్ష

(1-వ పేజీ తరువాయి)

మతి ఇవ్వబడింది.

ఇదిగాక గ్రామప్రాంతాల్లో పరపతి సౌకర్యాల అభివృద్ధికి ఒక దీర్ఘకాలిక ప్రణాళికను తయారు చేసేందుకుగాను రిజర్వుబ్యాంకు దేశం మొత్తం మీద 75 జిల్లాల్లో జరిపిస్తున్న విచారణ దాదాపు పూర్తి కావచ్చింది. పార్టు 'బి' రాష్ట్రాల్లో పరపతి సౌకర్యాల అభివృద్ధికి రిజర్వు బ్యాంకు కార్యక్రమం విస్తృతం కావాలని గ్రామీణ బ్యాంకింగ్ విచారణకమిటీ సిఫార్సుల ననుసరించి రిజర్వుబ్యాంకు మధ్యభారత్, తిరువాన్కూరు కొచిన్ ప్రభుత్వాలతో ఒడంబడిక కుదుర్చుకున్నది. పరపతి సంఘాలకు రిజర్వు బ్యాంకు క్రిందటి సంవత్సరం ఇచ్చిన అప్పు మొత్తానికి రెట్టింపు మొత్తం ఈ సంవత్సరం ఇచ్చింది.

కొరియా యుద్ధంవల్ల అన్ని దేశాల్లో వస్తువుల కు గిరాకీ చాలా ఎక్కువగా వుంటూవచ్చింది. చాల దేశాల రాజ్యాలన్నీ కూడా దాదాపు ఖర్చులో నే వున్నవి. భారతదేశం కూడా తిన ఎగుమతులవల్ల వచ్చినదానం...

బ్రిటన్ ఆర్థికస్థితి

ప్రధాన మంత్రి సమీక్ష

సాముదాయిక జరిమానాల సద్వినియోగం: ఎక్కడి డబ్బు అక్కడి యోగక్షేమాలకే

సికిందరాబాదు, సెప్టెంబరు 6: సాముదాయిక జరిమానాల రూపంలో తెలంగాణా ప్రజలనుండి ఆ మధ్యవసూలుచేయబడిన లక్షలాది రూపాయలు అక్కడికక్కడి గ్రామస్థుల యోగక్షేమాలకు తోడ్పడే వారిని బాగుపరిచే వివిధ ప్రణాళికలకు వినియోగింపబడుతాయని తెలుస్తున్నది.

సంఘద్రోహులను పట్టీయడంలో అధికారులకు తోడుపడక పోయినందువల్ల నైతేనేమి, చట్టబద్ధంగా స్థాపితమైన ప్రభుత్వాన్ని పాలదోయుటకు పూనుకొన్న ముఠాలకు ఎన్నో విధాల సాయపడినందువల్ల నైతేనేమి ఆ మధ్య తెలంగాణాలో చాలాగ్రామాలకు హైదరాబాదు ప్రభుత్వం పోలి తన్ని సాముదాయిక జరిమానాలు విధించియుండినసంగతి 'పత్రికా' పాఠకులకు తెలిసిందే.

ఈ ప్రణాళికనుగురించి ప్లాన్లు తయారుచేసి పంపవలసిందిగా ప్రభుత్వం కలెక్టర్లకు అప్పుడే ఆదేశాలు పంపినట్లు కూడా తెలిసింది.

నల్గొండ, వరంగల్లుజిల్లాల్లో కొన్నిగ్రామాలకు విధించియుండిన సాముదాయక జరిమానాలు ఇప్పటికింకా కొన్ని వసూలుకానే లేదనీ, ఆ ప్రాంతాలలో పరిస్థితులు ఇప్పుడు మామూలుకు వచ్చాయి గనుక వాటిని రద్దుచేసే విషయం ఆలోచిస్తున్నారనీ ప్రభుత్వప్రతినిధి ఒకరు చెప్పారు.

'పార్టీ కార్యాలయంలోనే నాయకులపై దౌర్జన్యం జరిగింది'

సుందరయ్య, నారాయణ రెడ్డిగార్ల పరిస్థితి: అజయ్ ఘోష్ ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 7: నిషానూరుపల్లి, రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్యగార్ల శరీరారోగ్యస్థితి తెలుసుకొని, అజయ్‌ఘోష్, రాజేశ్వర రావుగార్లు ఇవాళ ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఈజిప్టులో రాజకీయ నాయకుల అరెస్టులు

కైరో, సెప్టెంబరు 7: అలీ మెహర్ ప్రభుత్వం గతిం[illegible] వఫ్‌ద్ పార్టీ ...

విద్యార్థుల ప్రదర్శనలు

హైదరాబాదు కాంగ్రెసు కార్యదర్శి ఖండన

కోసనదిలో వరదలు

అదృశ్యమైన ఆలవందార్ ఆచూకీ

రాయపురం వీధిలో దొరికిన శిరస్సుపై పోలీసుల పరిశీలన

అమెరికా రాయబారి ప్రయాణం

లండన్‌కు మాస్కోనుండి

ఉత్తర ప్రదేశ్ తూర్పు జిల్లాలలో క్షామ పరిస్థితులు

డా॥ కుమారప్ప భావములు

అలహాబాదు, సెప్టెంబరు 6: ఉత్తర ప్రదేశ్ తూర్పు జిల్లాలలో క్షామ పరిస్థితులు ఏర్పడినట్లున్న ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన సుప్రసిద్ధ గాంధీయ ఆర్థిక శాస్త్రజ్ఞుడు డా॥ జె. సి. కుమారప్పగారు నేడు ఇక్కడ తెలిపారు. "నేను రోడ్డు కు దూరంగా వున్న గ్రామాలను చూచి వచ్చాను. ... పరిస్థితులు దుర్భరంగా వున్నాయి. ... ప్రభుత్వం చేస్తున్న సహాయం ఏమాత్రమూ చాలదు. ... ప్రభుత్వం వెంటనే ప్రజలకు తగిన సహాయం చేయవలెం అవసరము" అని శ్రీ కుమారప్పగారు అన్నారు.

కేరళ క్షామ ప్రాంతాలకు 'రెడ్‌క్రాస్' సహాయం

ఎర్నాకుళం, సెప్టెంబరు 6: కేరళము నందలి రెండు సముద్ర తీర తాలూకాలోను, మద్రాసు రాష్ట్రములోని ఒక తాలూకాలోను క్షామ పరిస్థితులు ఏర్పడివున్నవని, మందులు మున్నగునవి కావలెనని ఆరోగ్యశాఖమంత్రి అమృతకౌరుకు వ్రాసిన లేఖకు సమాధానంగా భారత రెడ్‌క్రాసునుండి కవయిత్రి నాయకురాలైన శ్రీ గోపాలన్‌కు సమాధానం వచ్చింది. "ఇందుకుగాను 12,000 వేల రూపాయలు మంజూరు చేశాము. రెడ్‌క్రాస్ సొసైటీ మద్రాసు శాఖను కనుక్కోవల్సింది. తగిన సహాయం చేయాల్సిందని వారిని కోరాము" అని రెడ్‌క్రాసువారు వ్రాసినలేఖ తెలుపుతున్నది.

పాకిస్తాను ప్రభుత్వ ఆర్థిక విధానము

పాక్ వాణిజ్యసంఘం ఖండన

జిన్నా వర్ధంతినాటి ప్రసంగానికి ప్రతిమా జిన్నా నిరాకరణ

మదరాసు వార్తలు

మదరాసు హైకోర్టు

ఒరిస్సా, మద్రాసు సరిహద్దులో 5 మైళ్ళ మేర మద్యనిషేధం

మద్రాసుకు తోడ్పాటుగా ఒరిస్సాప్రభుత్వ నిర్ణయం

కటక్, సెప్టెంబరు 6: మద్రాసులో మద్యనిషేధం సక్రమంగా కొనసాగుటకు తోడ్పడగలందులకై మద్రాసు సరిహద్దుకు లోపల 5 మైళ్ళ వరకూ మద్యనిషేధం అమలు జరుపడానికి ఒరిస్సా ప్రభుత్వం నిశ్చయించింది. ...

కుమారప్పకు నెహ్రూ ఆహ్వానం

బ్రిటిష్‌విమానప్రమాదం

ప్రముఖ పైలెట్ దుర్మరణం

కార్పరేషన్ ఎన్నికలు

మదరాసు లేబరుయూనియన్ అధ్యక్షుని ప్రకటన

విజయవాడ పురపాలక సంఘ ఎన్నికలు

అభ్యర్థుల నిర్ణయానికి ప్రజా పోషకస్థాపార్టీ ఉపసంఘం

బందరులో హత్య

హంతకుడనే ఆరోపణపై ఒకని అరెస్టు

బందరు, సెప్టెంబరు 6: ... నిన్న సాయంత్రంకాలం ... (స్వ. వి.)

దగాకోరుకు 1 సం॥ ఖైదు శిక్ష

బందరు, సెప్టెంబరు 6: ఇండియా ప్రభుత్వ ఇంటలిజెన్సు బ్యూరోలో ...

నూలు బేళ్ళలో రాళ్ళు

రూ. 1200 లు పుచ్చుకొని జవాను పరారీ

పర్షియా ఎదురు ప్రతిపాదనలు

(1 వ పేజీ తరువాయి)

కొమడవోలు గ్రామంలో కాపుసారా స్వాధీనం

త్రాగుబోతు ఉద్యోగిపై అధికారికి జరిమానా

ఏలూరు, సెప్టెంబరు 2: ఏలూరు పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ వి. నీలాస్వామి నాయుడుగారు, సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ ... సూర్యనారాయణగార్లు నిన్న చేరువలోవున్న కొమడవోలు గ్రామం దాడిచేసి, మూడు లీటర్ల ... కాపుసారా ... స్వాధీనం చేసుకొన్నారు. 6 గాలన్లసారా 100 గాలన్ల ఊట పట్టుకోబడినది. ఆ సందర్భంలో ఏలూరు స్టేట్ సర్వీసులో ఉద్యోగి అయిన ... అక్కడ ... అరెస్టు చేయబడ్డాడు.

నిందితులందరూ ఈ రోజు స్థానిక ... మేజస్ట్రేటుగారివద్ద హాజరు పెట్టబడ్డారు. మేజస్ట్రేటుగారు నిందితులకు ... రు 410/- జుల్మానాయున్ను ... రు 20/- జుల్మానాయున్ను విధించారు. (స్వ. వి.)

ఏలూరులో 8 మంది జూదరుల అరెస్టు: జరిమానా

ఏలూరు 3 సెం. పోలీసు ... పేటలోని ఒక జూదపుటింటిపై దాడిచేసి, అక్కడ జూదమాడుతుండి 8 మంది వ్యక్తులనూ అరెస్టుచేసి, 8 సెకలు, రు 681-13-0 రొక్కం స్వాధీనపరచుకున్నారు.

నిందితులకు ఈ రోజు, సబు మేజిస్ట్రేటు శ్రీ పి. శ్రీరామమూర్తిగారు రు 480/- జుల్మానా విధించారు.

లారీ ఢీకొని పడిపోయి వృద్ధురాలి మరణం

ఏలూరు, సెప్టెంబరు 4: నేడిక్కడ 80 ఏండ్ల స్త్రీ, లారీ ఢీకొని పడిపోయినందువల్ల మరణించింది. ఈమె పేరు పాతూరి తులశమ్మ. ... ఎదురుగా వచ్చిన లారీ ఈమెను పడవేసింది. అందువల్ల తగిలిన గాయాలమూలంగా ఆమె వెంటనే మరణించింది. స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టరు ... శవపంచాయితీ జరిపారు. లారీ డ్రయివరు ... అరెస్టు చేశారు. (స్వ. వి.)

పెన్నారు, కుముద్వతీ ప్రాజెక్టు

పని దాదాపు పూర్తి కావచ్చినది

అనంతపురం, సెప్టెంబరు 4: అనంతపురం జిల్లా హిందూపురము తాలూకాలో ప్రస్తుతము సాగులోనున్న 8 వేల ఎకరములకు శాశ్వత జలవసతి కల్గించునట్టి, అదనముగా రెండు వేల ఎకరముల మెట్ట భూమిని మాగాణిగా మార్చ గలిగినట్టి పెన్నారు కుముద్వతీ ప్రాజెక్టుపని పూర్తి గావచ్చినది.

పెన్నారు, కుముద్వతి రెండు నదుల ... వరద నీటిని ... ఈ ప్రాజెక్టు రెండు సంవత్సరముల క్రితము ప్రారంభింప బడెను. సుమారు వెయ్యిమంది కూలీలు పని చేశారు.

... టకు 2 లక్షలు, ఆనకట్ట నిర్మాణమునకు 6 లక్షలు, ... మొత్తము 9 లక్షలు సుమారు వ్యయమైనది.

ఆనకట్ట నిడివి సుమారు 860 అడుగులు, ... (స్వ. వి.)

తిరుపతిలో దొంగతనం: బ్యాంకు తాళంచెవులు దొరికినవి

తిరుపతి, సెప్టెంబరు 4: స్థానిక ... తిరుపతి పట్టణ కో ఆపరేటివ్ బ్యాంకు ... దొంగతనం ...

చెరకు ధర

...

కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించండి

పార్వతీపురం ఓటర్లకు సంజీవరెడ్డిగారి విజ్ఞప్తి

శ్రీకాకుళం, సెప్టెంబరు 5: ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు నిన్న పార్వతీపురంలో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ శాసన సభ ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థినే గెలిపించవలసినదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్వతీపురంలో నీటి కొరతలు ..., మాగాణి ప్రాజెక్టు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలకు కమ్యూనిస్టు ... ఎం. ఎల్. ఏ. ... కాంగ్రెసు అభ్యర్థినే ఎన్నుకోవాలని ... అన్నారు.

శ్రీకాకుళం మునిసిపల్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిలపటానికి పట్టణ కాంగ్రెసువారు నిర్ణయించారు. (స్వ. వి.)

కాంగ్రెస్ సభ్యుల ప్రవర్తన

ఇండూర్‌లో నియమావళి తయారయ్యే సూచన

... 12వ తేదీనాడు ఇండూరులో జరగనున్న అఖిలభారత కాంగ్రెసు శాసన సభ్యుల సదస్సులో రూపొందనున్నట్లు తెలుస్తున్నది.

పార్లమెంటరీ కార్యకలాపాలలోని వివిధాంశాలను ఈ సదస్సువారు ఉపసంఘాలు నియమిస్తారు. ...

తూర్పు జర్మనీ రాయబారవర్గం

బాన్, సెప్టెంబరు 5: తూర్పు జర్మనీ పార్లమెంటు పశ్చిమ జర్మనీకి రాయబారవర్గాన్ని పంపగోరుతున్నట్లుగా ...

గాంధి ఫిల్ములు

బొంబాయి, సెప్టెంబరు 6: మహాత్మాగాంధి జీవితాన్ని గూర్చి మూడు డాక్యుమెంటరీ చిత్రాలు త్వరలో ... ప్రదర్శించనున్నారు. ...

గీత ఉపన్యాసం

మద్రాసు, సెప్టెంబరు 7: ...

రాష్ట్ర ఆహార పరిస్థితి

ప్రభుత్వ సమీక్ష

మద్రాసు, సెప్టెంబరు 5, ... నెల ... రాష్ట్రపు ఆహార పరిస్థితి నుగురించి ప్రభుత్వం ఇలా ప్రకటించింది.

వర్షపాతం:- ఈ మాసార్థపు మొదటి భాగంలో కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, ... జిల్లాలలో ... శ్రీకాకుళం, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, బళ్లారి, నెల్లూరు, దక్షిణ ఆర్కాటు, సేలం, తిరుచినాపల్లి, తంజావూరు, రామనాథపురం జిల్లాలలో ఓమాదిరిగా పడినది. ...

పైరు:- శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, నెల్లూరు, చెంగల్పట్టు, తంజావూరు, తిరునల్వేలి, మలబారు, దక్షిణ కన్నడ, నీలగిరి జిల్లాల్లో తప్ప, మిగతా జిల్లాల్లో ఎదిగిన పైరు అంతబాగా లేదు. ...

పంటలు:- విశాఖపట్నం, తూర్పు గోదావరి, గుంటూరు, బళ్లారి, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, దక్షిణ కన్నడ, పుదుకోట డివిజను, మలబారు జిల్లాల్లో కోతలు ఏవీ జరుగలేదు.

వరి:- పశ్చిమ గోదావరి జిల్లాలో విస్తారంగా మాసూళ్లు జరుగుతున్నవి. ...

జొన్న:- ఉత్తర ఆర్కాటు, సేలం, కోయంబత్తూరు, తిరుచినాపల్లి, మధుర జిల్లాల్లో అక్కడక్కడ జొన్న పంట మాసూళ్లు జరుగుతున్నవి. ...

కంబులు:- సేలం, కోయంబత్తూరు, తిరునల్వేలి జిల్లాల్లో కంబుల మాసూళ్లు జరుగుతున్నవి. ...

రాగులు:- శ్రీకాకుళం, ఉత్తర ఆర్కాటు, సేలంజిల్లాల్లో మాసూళ్లు జరుగుతున్నవి. ...

బియ్యం:- ఒరిస్సానుంచి, విదేశాలనుంచి ఈ మాసార్థంలో మన రాష్ట్రానికి 18,014 టన్నుల బియ్యం దిగుమతి అయింది.

... మొత్తం మైలో 15,000 టన్నులు.

నిల్వ సరుకు:- జూలై 12 వ తేదీనాటికి రాష్ట్రంలోని బియ్యం నిల్వ 4,48,347 టన్నులు, జూన్ 28 వ తేదీనాటి నిల్వటన్నులు 4,09,734. ... 11,607 టన్నులు తగ్గింది. ... 1,33,740 టన్నులు. జూన్ 21 వ తేదీనాటినిల్వ 99,870 టన్నులు ... జూలై 12 వ తేదీనాటికి ... నిల్వ 84,881 టన్నులు, మైదా 2,986 టన్నులు.

జీవనవ్యయసూచీ సంఖ్య

మద్రాసు, సెప్టెంబరు 6: 1952 ఆగస్టు 23 వ తేదీతో అంతమైన వారములో మద్రాసునగర ... జీవనవ్యయసూచీ సంఖ్య 329, ... 1936 జూన్‌తో అంతమైన సంవత్సరం ఈ లెక్కకు ఆధారం.

మైలాపూరు రామకృష్ణ మఠంలో దుర్గపూజ

మద్రాసు, సెప్టెంబరు 7: ...

ప్రజల ఆహార అలవాట్లు

మార్చడానికి కృషి జరగాలని ఆర్థికమంత్రి సూచన

మద్రాసు, సెప్టెంబరు 6: ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ... తినుబండారములను ... ప్రజల తిండి అలవాట్లను మార్చుటకు ప్రయత్నించుట అవసరమని మద్రాసురాష్ట్ర హోటళ్ల సంఘ సభ్యులను విజ్ఞప్తి చేశారు.

మైలాపూర్ ... హోటలులో జరిగిన మద్రాసు రాష్ట్ర హోటళ్ల ద్వితీయ మహాసభకు వివిధ జిల్లాలనుండి పలువురు ప్రతినిధులు వచ్చారు.

ఆహ్వానసంఘ అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. రామనాథఅయ్యర్ ...

శ్రీ ఆర్. కృష్ణమూర్తి శ్రీ చిన్నఅన్నామలై కూడా మాట్లాడారు.

... అతిథులకు అందరకు అల్పాహార విందు జరిగింది.

స్వామి శివానంద 66 వ జన్మదినోత్సవం

మద్రాసు, సెప్టెంబరు 7: స్వామి శివానందుల 66 వ జన్మదినోత్సవం 8 వ తేదీ సాయంత్రం ...

త్యాగబ్రహ్మ భక్తజన సభ

మద్రాసు, సెప్టెంబరు 7: ...

గయవెళ్ళే యాత్రికులకు హెచ్చరిక

మద్రాసు, సెప్టెంబరు 7: సెప్టెంబరు 4 వ తేదీనుంచి 30 వ తేదీవరకు ...

పోర్చుగీసు బ్యాంకు లైసెన్సు రద్దు

ఇండియన్ ప్రభుత్వచర్యను రిజర్వుబ్యాంకు ప్రతీకారం

బొంబాయి, సెప్టెంబరు 6: బొంబాయిలో ... నేషనల్ ... అనే పేరుతో ... బాంకింగు వ్యాపారం చేస్తున్న ఒక పోర్చుగీసు బ్యాంకుకు ఇచ్చిన లైసెన్సును రద్దుచేయాలనే కాక ... రిజర్వుబ్యాంకు తెలియజేసింది.

... 1931 ... ప్రారంభించారు. ...

బస్తర్ గ్రామాల స్వాధీనం

మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై మాజీ సంస్థానాధిపతి దావా

నాగపూర్, సెప్టెంబరు 5: 1951 వ సంవత్సరపు స్టేట్ అక్విజిషన్ (ప్రాప్రైటరీ రైట్సు ఆక్టు (జమీందారీ రద్దు చట్టాన్ని) ప్రకారం ప్రభుత్వం ... 88 గ్రామాలను స్వాధీన పరచుకోవటం అక్రమమని మాజీ బస్తర్ సంస్థానాధిపతి మహారాజా ప్రవీర్ చంద్ర నాగపూర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్ను గురించి హైకోర్టులో ఈవేళ విచారం జరిగింది. తీర్పు కొద్దిరోజుల్లో ఇవ్వబడుతుంది.

ఉత్తర ప్రదేశ్ జమీందారీ చట్టం

అలహాబాద్, సెప్టెంబరు 5: ఉత్తర ప్రదేశ్ జమీందారీ రద్దుచట్టం రాజ్యాంగ విరుద్ధమైనదిగా తీర్పు చెప్పవలసిందని కోరుతూ, అలహాబాదు హైకోర్టులో దాఖలు చేయబడిన 6 రిట్ పిటిషన్లు ... అలహాబాదు హైకోర్టు ఫుల్ బెంచ్, సుప్రీం కోర్టుకూడా లోగడ విచారణ జరిపి, రాజ్యాంగ విరుద్ధమైన దేమీ అందులో లేదని తేల్చివున్నాయి. ...

రాజాస్థాన్‌లో జాగీర్ల రద్దు

జయపూర్, సెప్టెంబరు 5: రాజాస్థాన్ ప్రభుత్వం ఈ నెల 16 వ తేదీనుంచి జాగీర్లను స్వాధీనపరచుకోవటం ప్రారంభిస్తుందని ... 80 వేల ... సాలుకు 80,800 చదరపు మైళ్లు ... 30 వేల రూ. ఆదాయం వస్తుంది.

నాగపూరులో క్షయరోగులకు సంచార వైద్యశాల

నాగపూరు, సెప్టెంబరు 6: ...

సలహా సంఘాల్లో చిన్న వర్తకులకు స్థానం

వాణిజ్యమంత్రి హామీ

మద్రాసు, సెప్టెంబరు 6: వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తమిళ వాణిజ్యమండలివారి విజ్ఞప్తికి సమాధానంగా సలహా సంఘాలలో చిన్న వర్తకులకు ప్రాతినిధ్యం కల్పించుట గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

తమిళ వాణిజ్యమండలి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి సన్మానం చేసి ఒక విజ్ఞప్తి సమర్పించారు. ...

అవసరమైన వర్తక ప్రముఖుల ప్రత్యేకమైన ... స్థానిక ధరలను అదుపులో వుంచుటకు కాఫీగింజలను దిగుమతి చేసుకోనివ్వాలని కూడా సూచించారు.

సన్మానితులకు కృతజ్ఞత తెలిపి ...

కార్యదర్శి శ్రీ వి. ఎస్. ఎల్. నాదర్ వందనము లర్పించారు.

నగరాభివృద్ధి స్కీములు

మద్రాసు, సెప్టెంబరు 6: నిన్న సాయంత్రం రిప్పన్ భవనములో జరిగిన స్పెషల్ మీటింగులో 1952/53 లో అమలు జరుపదలచిన పది నగర అభివృద్ధి స్కీముల నిమిత్తం రు 18 లక్షల 89 వేల 7 వందల అప్పు ఇవ్వవలసిందిగ ప్రభుత్వాన్ని కోరుటకు నిశ్చయించారు.

నేటి సమావేశమునకు మేయరు శ్రీ శిబల్ తుల్లా అధ్యక్షత వహించారు.

తరువాత జరిగిన సాధారణ సమావేశంలో అఖిలభారత స్థానికోద్యోగుల ... శ్రీ ఎస్. రామనాథ అయ్యర్, శ్రీ ఏ. ఆర్. వి. ఆచారి గార్లను జనరల్ బాడీ సభ్యులుగ ఎన్నుకున్నారు.

... కౌన్సిల్ సమావేశం వాయిదాపడింది.

శ్రీ హారీస్ సి. బైక్, బి. ఎ., యం. యస్., యం. ఎ.

ఎకరాకు 7776 పౌనుల వరిపంట

వెయ్యారుమంది పోటీలో నిజామాబాదు రైతు విజయం

సికిందరాబాదు, సెప్టెంబరు 5:- 1158 మంది రైతులు పాల్గొన్న ఒక పెద్ద పంటలపోటీలో నిజామాబాదు రైతు ఒకరు ఒకే ఒక ఎకరం పొలంలో 7776 పౌనుల వరిపండించి అగ్రస్థానం అందుకొన్నారు. ప్రభుత్వ వ్యవసాయశాఖవారు ఈ పోటీ ఏర్పాటుచేశారు.

రాయపట్నంలో కార్మిక కాంగ్రెసు

రాయపట్నం, సెప్టెంబరు 3: మధిర తాలూకా రాయపట్నంలోని ... కార్మికులు మొన్న 30 వ తేదీనాడు సమావేశమై, తమ భవిష్యదభివృద్ధికి ... అవశ్యకతను గుర్తించి, ... కాంగ్రెసు అనే పేరుతో ఒక సంఘం నెలకొలిపారు.

ఓరుగల్లులో వేదసప్తాహం

వరంగల్లు, సెప్టెంబరు 4. ఓరుగల్లు ఆర్యసమాజ పక్షాన మొన్న ఆగస్టు 27 తేదీమొదలు ... వేదసప్తాహం జరుపబడింది. ఈ సందర్భంలో శాస్త్రిగారు ... అతిశేలిక భాషలో ఎల్లరకు అర్థమయ్యే రీతిని వివరించారు. ... ఈ వారం ... దాదాపు 2 వేలమందికి అన్నదానం జరిగింది. (ఒ వి)

గద్వాల పట్టణ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

గద్వాల, సెప్టెంబరు 2 గద్వాల పట్టణ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈ దినం సాయంత్రం పట్టణ కాంగ్రెసు అధ్యక్షుని అధ్యక్షతను జరిగింది. ... ప్రదేశ కాంగ్రెసు నుండి వచ్చిన సర్క్యులరు ప్రకారం ప్రాథమిక సభ్యులను చేర్పించు గడువు 15 సెప్టెంబరు వరకు పొడిగించబడినందున సభ్యులు యితోధికంగా సభ్యత్వం చేయించాలని అభ్యర్థించారు.

...

నెల్లూరు మునిసిపాలిటీ ఓటర్ల జాబితాలు

గజిబిజిగా వున్న వైనం

నెల్లూరు, సెప్టెంబరు 6: ఈపుర పాలక సంఘం ఎన్నికలకు నిలబడే అభ్యర్థులకు సప్లయి అయిన ఓటర్ల జాబితాలు గజిబిజిగా వున్నాయి. ...

ఆంధ్రరాష్ట్ర సంపాదనకు కోటముందు ప్రాయోపవేశం

సత్యాగ్రహుల సంఖ్య పెరుగుదల

మద్రాసు, సెప్టెంబరు 7: కోటకు ఎదురుగా నిన్నను కొత్తగా తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ వాస్తవ్యులు డా॥ కపిల వాయి సీతా ...

... ఇత్యాది దురవిధానాలవల్ల ఆంధ్ర సోషలిస్టుల యొక్కగానీ, స్వామి సీతారాం అనుచరుల యొక్కగానీ ఉత్సాహం దిగదు. ఈచర్యలు జరుపుతున్న పరిపాలకులకే అప్రతిష్టనస్తుంది. అని సోషలిస్టు ప్రముఖులు మద్దూరి అన్నపూర్ణయ్యగారు నేడొక ప్రకటన చేశారు. ఆంధ్రరాష్ట్రం కోసం జరుగుతున్న ఈఉద్యమం కొనసాగుతున్న ధోరణి పట్ల అన్నపూర్ణయ్యగారు సంతృప్తి వెల్లడించారు. ఆగస్టులో విజయవాడలో 150 మంది సోషలిస్టులు సత్యాగ్రహం చేశారనీ, వీరిలో 66 సరికి, ఏలూరుకు చెందిన 25 మందికి కారాగార శిక్షలు పడ్డాయనీ అయన అన్నారు. నిరాహార దీక్షితులకు బలవంతంగా ఆహారం ఎక్కించడం ... ప్రజా ఉద్యమాన్ని దమననీతి అణచజాలదనీ, స్వామిసీతారాంగారిని ఏకాకిగా వదలకుండా ఈ ఉద్యమాన్ని చేబూనిన సోషలిస్టులు దీనిని కడకంటా సాగిస్తారని, ఆంధ్రరాష్ట్ర సమస్య ఆంధ్రులకు జీవన్మరణ సమస్య అనీ అన్నపూర్ణయ్యగారన్నారు.

... అలాగే నిన్న శ్రీ సాంబమూర్తి, లచ్చన్న మున్నగువారలతో సంప్రదింపులు జరిపారు.

ఆంధ్రరాష్ట్రం వస్తే రాయలసీమకే మేలు

కర్నూలులో నాగిరెడ్డిగారి ప్రసంగం

కర్నూలు, సెప్టెంబరు 6: ఆంధ్ర రాష్ట్రమేర్పడితే సర్కారు వారికన్నా రాయలసీమ వారికే ఎక్కువ మేలు కలుగుతుందని శాసనసభ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు తరిమెల నాగిరెడ్డి గారు మొన్న నిక్కడ ఒక సభలో ఉపన్యసించారు. ...

నాగిరెడ్డిగారు ఈ జిల్లాలో 8 రోజులు పర్యటించి మొన్న ఇక్కడికి వచ్చారు. ...

బందరు మునిసిపల్ ఎన్నికలు

బందరు, సెప్టెంబరు 6: ఈ పురపాలక సంఘ ఎన్నికలు ఆపుచేయించటానికి సన్నాహాలు జరుగుతున్నవని తెలిసింది. సోమవారం నాడు హైకోర్టులో రిట్ పిటీషను దాఖలవుతుందట. ఎన్నికలకు నిలిచే అభ్యర్థులు దరఖాస్తులు దాఖలు చేయడం నిన్న ...

సోంపేటలో చౌకడిపోల ఆవశ్యకత

సోంపేట, సెప్టెంబరు 4: ఇక్కడ ధాన్యం బస్తా ధర రు. 17/-ల నుంచి రు. 31/-కి పెరిగింది. పేదలు తిండి గింజలకు చాలాఅవస్థలుపడుతున్నారు. చౌకడిపోలు ఏర్పాటు చేయాలని ఆందోళన చేస్తున్నారు. (స్వ. వి.)

... ఉపన్యసించారు. రాత్రి పేట యువజన సంఘంవారు రెడ్డిగారికి స్వాగతమిచ్చారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల ఐక్యసంఘ మహాసభ ఈ 14-న రేపల్లెలో దాలిపర్తి శేషయ్యగారి అధ్యక్షతన జరుగుతుంది.

"పల్లెలను పట్నాలుగా మార్చడం వాంఛనీయంగాదు"

గ్రామస్థులకు నగర సౌకర్యాలను లభింపచేయడానికే ప్రయత్నించాలని రామమూర్తిగారి సలహా

మద్రాసు, సెప్టెంబరు 7: కొంఠంకట రామమూర్తిగారు నిన్న సాయంత్రం త్యాగరాయ నగరంలోని మద్రాసు సాంఘిక, సాంస్కృతిక క్లబ్బులో భారతదేశంలోని గ్రామాలు, పట్టణాలు ఏవిధంగా అభివృద్ధి చెయ్యవలసిందీ చెప్పారు.

శ్రీ రామమూర్తిగారు ఇలా అన్నారు: "భారతదేశం సంపత్స్వృద్ధం కావాలనంటే ముందు గ్రామాలను వృద్ధిచెయ్యాలి. మనదేశంలో 100 కి 80 మంది ప్రజ గ్రామాల్లోను 20 మంది పట్టణాల్లోనూ ఉన్నారు. గ్రామాలకు ఎంతవరకు పట్టణ సౌకర్యాలు కల్గించాలో ఆలోచించాలి ...

... రాలు, దుకాణాలు, వ్యవసాయ, పశు సౌకర్యము మొదలైన కార్యాలయాలు ఉంటాయి. అదేవిధంగా ఇంతకన్నా ఎక్కువజనాభాగల కొన్ని గ్రామాలను చేర్చి యీ సౌకర్యాలు కల్గింద వచ్చును. అందరికీ సమానదూరంలో ఉండేచోట ఈ ఏర్పాట్లుచెయ్యాలి.

తర్వాత సహకార కార్యవిధానం సూచిస్తాను. ...

"మనదేశం జనాభాలో 100 కి 80, 60 వంతులు వ్యవసాయంలో ... అప్పుడే దేశం సమగ్రంగా వృద్ధి పొందుతుంది."

చేనేతపరిశ్రమపట్ల యూనియన్ పరిశ్రమలశాఖమంత్రివైఖరివిమర్శ

శ్రీకాకుళం చేనేత పారిశ్రామికుల సభ తీర్మానం

శ్రీకాకుళం, సెప్టెంబరు 6: చేనేత పరిశ్రమ విషయమై యూనియన్ వాణిజ్య, పరిశ్రమలశాఖమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు సెప్టెంబరు 1వ తేదీన మద్రాసులో వెలిబుచ్చిన అభిప్రాయాలను శ్రీకాకుళంజిల్లా చేనేత పారిశ్రామికుల మహాసభవారును, ...

... అని మద్రాసురాష్ట్ర చేనేతపారిశ్రామికుల సంఘ అధ్యక్షుడు శ్రీ సోమప్ప గారు ప్రకటించారు. "భారతదేశంలో వున్న 29 లక్షల చేమగ్గాలు సాలుకు 150 కోట్ల గజాలబట్ట ఉత్పత్తి చేస్తున్నవి. చీరెలు, ధోవతుల ఉత్పత్తిని చేమగ్గాలకు ప్రత్యేకించాలని శిఫారసు చేసినందుకు చేమగ్గాల పారిశ్రామికులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతాబద్ధులై వున్నారు. ఈపరిశ్రమ పురాతనమైనది జాతీయమైనది. ఇట్టిపరిశ్రమను రాష్ట్రీయప్రభుత్వములు, కేంద్రప్రభుత్వము రక్షించాలి. వికేంద్రీకృతమైవున్న ఈ పరిశ్రమ గ్రామసీమలలో నిరుద్యోగమును తొలగిస్తుంది. ఈపరిశ్రమవల్ల కలిగే ఆర్థికలాభాలు మరే పరిశ్రమవల్ల కలుగవు" అని శ్రీ సోమప్పగారు తమ ప్రకటనలో చెప్పుచున్నారు.

కాంగ్రెస్ సభ్యులను చేర్పించే గడువు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

విజయవాడ, సెప్టెంబర్ 6: కాంగ్రెసు సభ్యులను చేర్చగడువు పొడిగించ బడినట్లు పత్రికలలోపడినది. అది ఆంధ్రప్రాంతానికి వర్తించదనీ, ఆగస్టు 31 తో ఈ ప్రాంతానికి గడువు తీరిపోయిందనీ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి కాకాని వెంకటరత్నంగారు ప్రకటిస్తున్నారు. కనుక జిల్లాకాంగ్రెసు సంఘాలు సభ్యుల మొత్తంసంఖ్యలను 8వ తేదీకల్లా ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి ...

ప్రజారోగ్య సంరక్షణ

ఆహారవస్తు విక్రేతల బాధ్యత

నిడదవోలు, సెప్టెంబరు 4: ప్రజారోగ్య సంరక్షణలో ఆహారవస్తు విక్రేతల బాధ్యతలను వివరిస్తూ నిన్న నిక్కడ ఒక సమావేశంలో పురప్రముఖులు ప్రసంగించారు. పంచాయితీ బోర్డు ఆరోగ్యశాఖవారు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి భోజన, ఫలహారశాలల, పండ్లు, కూరగాయల దుకాణాల, మాంస విక్రయ శాలల యజమానులు హాజరైనారు. ఇలపర్తి నారాయణమూర్తిగారు అధ్యక్షత వహించారు. శానిటరీ ఇన్‌స్పెక్టరు రాయబారపు సుందర సత్యనారాయణ, రాయప్రోలు రాములింగ దీక్షితులుగార్లు ప్రసంగించాక అధ్యక్షుడు అధికారవర్గం అంగడి యజమానులను సమరసభావంతో ఆహ్వానించి సలహా లివ్వడానికి ఇట్టి సమావేశం జరపడం రాష్ట్రంలో యిదే ప్రథమమనీ, ఈ పద్ధతి ప్రశంసనీయమనీ అన్నారు. వర్తకుల తరఫున బూర్ల గడ్డ సుబ్బారావుగారు ప్రసంగించారు. ఆరోగ్య విధులను అంగళ్ళవారి సాధకబాధకాలు ఆలోచించి, సక్రమంగా అమలు జరుగునట్లు చూడడానికి 10 మందితో ఒక వుపసంఘం ఏర్పాటు చేశారు. (స్వ. వి.)

ఉపాధ్యాయుని సస్పెన్షన్

రాజమండ్రి, సెప్టెంబరు 2: రాజోలు తాలూకా పుల్లేటికుర్రు బోర్డు ఎలిమెంటరీ స్కూలు హెడ్మాస్టరు బ్రాంచి పోస్టుమాస్టరు, అయిన శ్రీ అయ్యగారి చినసూర్యనారాయణ అనేవారు, అక్కడి పోస్టు ఆఫీసు సేవింగ్సు బాంకు అక్కౌంటు ద్రవ్యమును అక్రమ ఉపయోగము చేసినాడనే నేరమును, పోలీసువారు జిల్లాబోర్డు ప్రెశిడెంటుగారికి తెలియబరచగా వారు విచారణ అయ్యే పర్యంతం ఆ ఉపాధ్యాయుని సస్పెండులో వుంచుతూ నిన్న ఉత్తర్వులు జారీచేశారు.

ముట్నూరి కృష్ణరాయభవనము

బందరు, సెప్టెంబరు 6: ఆంధ్రజాతీయ కళాశాలలో కట్టబోవు నూతన భవనమునకు ముట్నూరి కృష్ణారావు గారి పేరుపెట్టాలని డా॥ పట్టాభిగారి సూచనను ... (స్వ. వి.)

గుంటూరు మునిసిపల్ ఎన్నికలు

హైకోర్టు ఉత్తరువుపై దరఖాస్తుల స్వీకారం ఆపుదల

గుంటూరు, సెప్టెంబరు 6: ఈ పురపాలకసంఘ ఎన్నికల సందర్భంలో అభ్యర్థుల దరఖాస్తులను నేడు దాఖలు చేయవలసి వుండె. ... పురపాలకసంఘ ఎన్నికల కార్యక్రమం నిలిపి వేయబడి నైనది. ఈ త్తరువులు త్వరలో జారీ కాగలవు' ఈ టెలిగ్రాం చూచుకొని కమీషనరుగారు దానిని ఖాయపరచ వలసిందిగా కోరుతూ తిరిగి హైకోర్టుకు టెలిగ్రామిచ్చారు. ఈ పరిస్థితులలో తగిన ఆ ఉత్తరువులు చేయవలసిందని లోకల్ బోర్డ్సు ఇన్‌స్పెక్టరుకు కూడా ఒక టెలిగ్రామిచ్చారు. నేడు దరఖాస్తులు దాఖలు చేసే వేళ వరకూ రెండుచోట్ల నుంచీ కూడా జవాబులు రాలేదు. అందుచే మొదటి టెలిగ్రాఫ్ ఉత్తరువు ననుసరించి దరఖాస్తులు స్వీకరించడం మానివేశారు.

ఒక అభ్యర్థి దరఖాస్తులు దాఖలు చేయవలసినవేళ దాటిపోతూండగా ఆదరాబాదరా వచ్చి, తీరా ఈసంగతి తెలిసి చాలా ఆశాభంగం పొందారు. (స్వ. వి.)

తిరుపతి మునిసిపల్ ఎన్నికలు

దరఖాస్తుల దాఖల్ ఆరంభం

తిరుపతి, సెప్టెంబర్ 6: ఈపూరి మునిసిపల్ ఎన్నికల సందర్భంలో అభ్యర్థులు దరఖాస్తులుదాఖలు చేయడం నేడు ఆరంభమైంది. 8వ తేదీవరకూ ఇది జరిగి, 9-న వీటి పరిశీలన జరుగుతుంది. సక్రమ దరఖాస్తులను 18-న ప్రకటిస్తారు. పోలింగు అక్టోబరు 14న జరుగుతుంది. (స్వ. వి.)

బొంబాయి ఆంధ్రసహకార పరపతీ సంఘం ఎన్నికలు

... వై. ఎస్. మూర్తిగారు మేనేజింగ్ కమిటి సభ్యులు. వై. వి. దీక్షిత్, ఆర్. కె. చింతామణి, కె జి మూర్తి సి. ఆర్. మూర్తి డాక్టరు రామమోహనరావు, ఎం. వి. నరసింహన్, ఎల్. సూర్యనారాయణమూర్తిగార్లు.

అఖిలాంధ్ర విద్యార్థి మహాసభ

భీమవరం, సెప్టెంబరు 3: స్థానిక విద్యార్థులు నిన్న సమావేశమై ఈ క్రిందివారిని అఖిలాంధ్ర విద్యార్థి మహాసభకు ఆహ్వాన సంఘముగా ఎన్నుకొన్నారు. వి. ఆర్. తూపాటి (అధ్యక్షుడు) కె. రాఘవరావు (కార్యదర్శి) ఎస్. సత్యనారాయణ, జి. కె. సత్యం, ఎం. సూర్యనారాయణరాజు, వి. గంగమాంబ (కోశాధికారిణి) పి. యు. ని. చౌదరి (కార్యదర్శి) మహాసభ 14, 15 తేదీలలో జరుగుతుంది.

ఆంధ్రలో గల విద్యార్థులందరూ ఇదే ఆహ్వానంగా ఎంచి ఈమహాసభకు వచ్చి పాల్గొనాలని కార్యదర్శి రాఘవరావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

రంగారెడ్డిగారి సంచార కార్యక్రమం

మద్రాసు, సెప్టెంబర్ 6: మద్రాసు ప్రభుత్వ పబ్లిసువర్కుస్‌శాఖా మంత్రిగారు రంగారెడ్డిగారు సెప్టెంబరు 12వ తేదీన మద్రాసులో బయలుదేరి 13,14 తిరుచినాపల్లి శ్రీరంగందూను 15కు మద్రాసు చేరుకుంటారు.

రామదండు పర్యటన

వీరఘట్టం, సెప్టెంబరు 3: ఈ తాలూకా పరిహస్తున ఉన్న పల్లాడు తాలూకా నుండి యీ తాలూకా పుల్లలచెరువు గ్రామానికి రామదండు వచ్చింది. యీ దండులో సుమారు 4, 5 వందల జనం ఉన్నారు. ... (స్వ. వి.)

క్రీడారంగం: మంజ్రేకర్ చే మరొక సెంచరీ

మైనర్ కౌంటీలతో ఇండియా క్రికెట్ మాచ్

వార్విక్, సెప్టెంబరు 6: ఇండియా జట్టుకు ఇంగ్లాండు మైనర్ కౌంటీల జట్టుకు నేడిక్కడ ప్రారంభమైన ... ఎల్. మంజ్రేకర్ ఒక సెంచరీ కొట్టాడు. ఈ పర్యటనలో ఇతడు సెంచరీ కొట్టడం ఇది 3-వ సారి. ...

రేడియో

మంగళవారం, సెప్టెంబరు 9 తేదీ

విజయవాడ

... వార్తలు. 7-30 వి. వి. రామన్ 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళం. 1 మహిళా మండలి. 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥, 1-50 గానమంజరి (5), 2 తమిళమున వా॥, 2-10 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, (తమిళం), 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 4-30 పాశ్చాత్యసంగీతం (రి)

సా॥ తిరువెల్లూర్ వీరరాఘవన్ వయొలిన్, 6 ఆంగ్లమున వా॥, 6-10 స్థానిక ప్రకటనలు-వాతావరణం, వాణిజ్యవా॥ (ఆంగ్లం), 6-20 ఆరణి దాశరథి చార్యులు, 7 తిరుప్పూరల్ నుండి ...

...

Ltd. Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.